

ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



డిఫెన్స్ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ప్రచారంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

# కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పండి

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- నియోజకవర్గంలో జోరుగా ప్రచారం

ఎల్బీనగర్, నవంబర్ 6 : ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్లలు తెలియని నాయకులు ఎన్నికల బరిలోకి వస్తున్నారని, వారికి ఓటు ఆయుధంతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చంపాపేట డిఫెన్స్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘాల,పల్లవిగార్డెన్స్‌లో వీర శైవ లింగాయత్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌తో కలిసి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో అన్ని ప్రధాన సమస్యలను పరిష్కారం చేశామన్నారు. 20 దశాబ్దాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో ఎల్బీనగర్‌లో విశ్వనగర హంగులను సమకూరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, కర్మన్‌ఘట్ హనుమాన్ దేవాలయం ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి, వీరశైల లింగాయత్ ప్రతినిధులు పాల్గొన్నారు.



టీడీపీ మాజీ ఫ్లోర్‌లీడర్, సీనియర్ టీడీపీ మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లుకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

### బీఆర్ఎస్‌కే ప్రజల మద్దతు

ఎల్బీనగర్, నవంబర్ 6 : ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎల్బీనగర్ మున్సిపాలిటీ టీడీపీ మాజీ ఫ్లోర్‌లీడర్, టీడీపీ మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు తన అనుచరులతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకుడు గజ్జల మధుసూదన్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పర్నె వరప్రసాద్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ దేవాలయ కమిటీ ధర్మకర్త మధుసాగర్, మాజీ అధ్యక్షుడు తిలక్‌రావు, రాకేశ్, ఇంద్రాజీ, శ్రీధర్‌తో పాటుగా పార్టీలోచేరిన నాయకులు శేఖర్, బలరాం, ఆనంద్, శైలేందర్, గౌరీ శంకర్, అబ్దుల్ రహమాన్, కృష్ణారెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్, నవంబర్ 6 : ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పదకొండు డివిజన్లలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ నాయకులు బూత్‌ల వారీగా పార్టీ నాయకులు, శ్రేణులు ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు.

### అభివృద్ధి బాటలో ఎల్బీనగర్

చంపాపేట, నవంబర్6: ఎల్బీనగర్ నియోజకవర్గం భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి తానే చేశానని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు పోనుగోటి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన చంపాపేట డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ పార్కులో డిఫెన్స్‌కాలనీ, ఎస్వీకాలనీ, దుర్గానగర్ కాలనీ, మాధవనగర్ కాలనీ వాసులతో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేమ్‌రెడ్డి నరసింహారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, గజ్జల మధుసూదన్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డితో కలిపి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు సుంకోజు కృష్ణమాచారి,బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, కాలనీల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, వంగ జగన్నాథ్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, బిల్లకంటి కిరణ్‌కుమార్ గుప్త, మహిళా వింగ్ అధ్యక్షురాలు రోజారెడ్డి, నాయకులు నిషీకాంత్‌రెడ్డి, గౌతంరెడ్డి, గోగు శేఖర్‌రెడ్డి, చేగోని మల్లేశ్ గౌడ్, గౌర శ్రీను, పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి గెలిపించండి


హయత్‌నగర్, నవంబర్ 6 : సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి అభ్యర్థించారు. బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, డివిజన్ జనరల్ సెక్రటరీ యానాల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్ పాల్గొన్నారు.

### మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి

వనస్థలిపురం, నవంబర్ 6 : బీఆర్ఎస్ పార్టీకి అధిక మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లో నీలా రాజశేఖర్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.




ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు యాదగిరి




ప్రచారం చేస్తున్న బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ వెంకటేశ్ గౌడ్




ప్రచారంలో పాల్గొన్న నాయకుడు శ్రీధర్, శైలేందర్



శారదానగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి



సాహెబ్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



విజయశ్రీకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న మన్సూరాబాద్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి

## పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఎమ్మెల్సీ రమణను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

మన్సూరాబాద్, నవంబర్ 6: ఎల్బీనగర్, ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో 21వ పద్మశాలి దసరా మేళాను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ, మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి పరికిపండ్ల నరహరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మాజీ రాజ్యసభసభ్యుడు రాపోలు ఆనందభాస్కర్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగంట్ల స్వామి, సీనియర్ నాయకులు గర్థాసు బాలయ్య, చిలివేరు కాశీనాథ్, సీత ఆంజనేయులు, రాపోలు సుధాకర్, మచ్చ సుధాకర్, కర్నాటి శ్రీనివాస్, వర్కాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌పై అవగాహన కల్పించండి

ఎల్బీనగర్, నవంబర్ 6 : వైకల్యం ఉన్న వ్యక్తులకు ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను అందుకునేందుకు సాక్ష్యం– ఈసీఐ పీడబ్ల్యూడీ యాప్‌పై అవగాహన కల్పించాలని ఎన్నికల అధికారులు తెలిపారు. అందులో భాగంగా దివ్యాంగుల కోసం ఈ యాప్‌ను భారత ఎన్నికల సంఘం ప్రారంభించిందన్నారు. మొబైల్‌లో ప్లే స్టోర్ నుంచి సాక్ష్యం– ఈసీఐ పీడబ్ల్యూడీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, అనంతరం మొబైల్ నంబర్లతో నమోదు చేసుకోవాలని వారు సూచించారు. వివరాలకు ఏఆర్ఓ, హయత్‌నగర్ తహసీల్దార్ ఫోన్ నంబర్ 9849904226లో సంప్రదించాలని వారు కోరారు.

## నాలుగు నామినేషన్లు దాఖలు

ఎల్బీనగర్, నవంబర్ 6 : ఎల్బీనగర్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా చామకూర రాజయ్య రెండో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పంకజకు అందజేశారు. అదే విధంగా స్వతంత్ర అభ్యర్థులుగా పెండ్యాల వినోద్‌కుమార్, నల్లమడుగు శోభారాణి, పాటిబల్ల అంజలి తమ నామినేషన్లను దాఖలు చేశారు.

## మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

హయత్‌నగర్, నవంబర్ 6 : అక్రమంగా, అనుమతి లేని మద్యం నిల్వలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు కొనసాగించి మద్యం బాటిల్స్‌తో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సోమవారం ఈ మేరకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆటోనగర్, సామనగర్, కమలానగర్‌లలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి బైక్‌పై అక్రమంగా మద్యం తరలిస్తున్న కేశ మహేశ్ వద్ద రూ.7920 విలువైన మద్యం బాటిల్స్, బంజారాకాలనీలో సపావత్ దశరథ్‌ల వద్ద దాదాపు రూ.11,880ల విలువైన మద్యం బాటిల్స్‌తోపాటు బైక్, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తికి జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, 6 నవంబర్: కులం పేరుతో దూషించిన నిందితుడు యెల్లు తిరుపతి రెడ్డికి ఆరునెలల జైలుశిక్ష, వెయ్యి రూపాయాల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అదనపు పీపీ శేరి ప్రతాప్‌రెడ్డి వివరాల మేరకు శామీర్‌పేట్ మండలం లాల్‌ఘాడి మలక్‌పేట్‌కు చెందిన సిరిసాదుల శంకర్‌కు తుర్కపల్లి గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి డబ్బులు ఇవ్వాలి. తిరుపతిరెడ్డి వద్దకు వెళ్లి అడగగా శంకర్‌ను కులం పేరుతో దూషించగా బాధితుడు శామీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.